క్లుప్తంగా

పోలింగ్ కేంద్రం తనిఖీ



పోలింగ్ బూత్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ

లింగాల : మండలంలోని దొండ్లవాగు ప్రాథమికోన్నత పాఠశాలలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీఓ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌బూత్‌ల స్థితిగతులను ఆయన పరిశీలించారు. పోలింగ్‌భూత్‌లలో విద్యుత్, నీటి సౌకర్యం, గదులు తదితర అంశాలపై పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయండి



మోడల్‌టౌన్ అభివృద్ధి పనులపై చర్చిస్తున్న ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాడా కార్యాలయంలో మోడల్ టౌన్ అధికారులు, మున్సిపల్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతవరకు వచ్చాయని.. శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. సిటీ సెంట్రమ్, షాపింగ్ కాంప్లెక్స్, ఉలిమెల్ల చెరువు, మినీసెక్రటేరియట్, క్రికెట్ స్టేడియం, జంక్షన్‌ల ఆధునీకరణ తదితర అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిసెంబర్‌లో పులివెందుల పర్యటన ఉంటుందని, ఆయన వచ్చేనాటికి పులివెందుల మోడల్ టౌన్‌లో జరుగుతున్న సుందరీకరణ పనులు పూర్తి అయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఏడీ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం ఎస్ఐగా హృషికేశ్వర్‌రెడ్డి



కమలాపురం : స్థానిక ఎస్ఐగా హృషికేశ్వర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రొద్దుటూరు త్రిటౌన్ ఎస్ఐగా పని చేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న చిన్నపెద్దయ్య వీఆర్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతుంటే 91211 00532కు సమాచారం అందించాలన్నారు.


నేడు 'యాత్ర-2' షూటింగ్

వేముల : వేములలో శనివారం యాత్ర-2 సినిమా షూటింగ్ చేయనున్నట్లు సినిమా నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డితో సమావేశమై చర్చించి షూటింగ్ నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు

పులివెందుల టౌన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన స్థానిక శ్రీరామా టెంపుల్ సచివాలయం పరిధిలోని గోపివిహార్ వీధి, నగరిగుట్ట, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని ఆయన వివరించారు. భవిష్యత్తులో జరుగబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలకు మద్దతు తెలపాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వెంటనే అధికారుల ద్వారా పరిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేముల ఉన్నత పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థుల

వేముల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 1980–81 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 42 సంవత్సరాల అనంతరం ఒకేచోటికి చేరుకుని పూర్వ విద్యార్థులందరు ఒకరికొకరు క్షేమసమాచారాలు తెలుసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

విద్యాప్రదాయినీ.. సరస్వతీ నమోస్తుతే...

పులివెందుల టౌన్ : పట్టణంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. అమ్మవారిని రోజుకో అలంకారంలో అమ్మవారు దేదీప్యమానంగా వెలిగిపోతూ భక్తులకు కనువిందు చేస్తున్నారు. శుక్రవారం అమ్మవారిశాలలో సరస్వతిదేవి అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ఘనంగా అమ్మవారి బిందె సేవ

అమ్మవారి మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిశాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్, శాశ్వత ఉభయదారుల ఆధ్వర్యంలో ఉదయం బిందె సేవను నిర్వహించారు.

వేంపల్లెలో..

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో పెళ్లికాని యువకులు మాతను నెత్తిన పెట్టుకుని పురవీధుల్లో ఊరేగించారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు.

వాసవిమాతను దర్శించుకున్న ఎంపీ

స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో వాసవిమాతను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి శుక్రవారం దర్శించుకుని అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పులివెందుల : గ్రామోత్సవంలో సంప్రదాయ దుస్తులతో ఆర్యవైశ్య యువకులు

అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంపీని సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవీ ఆలయం నుంచి పట్టణంలోని పుర వీధుల్లో బిందె సేవ వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. యువకులు కళశము తలపై పెట్టుకుని అమ్మవారిశాల నుంచి చౌక్ సెంటర్ మీదుగా ఆర్ఎస్ రోడ్డులోని రైల్వే గేటు వరకు వెళ్లడంతో పాటు పలు కాలనీల్లో బిందె సేవ ఊరేగింపు నిర్వహించారు. శ్రీ నటరాజ డప్పుల వాయిద్యములతో చేసిన ఊరేగింపు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

సింహాద్రిపురం : పాతూరు చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారు శ్రీసరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. శుక్రవారం మూలానక్షత్రం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బొజ్జాయిపల్లెలోని చౌడేశ్వరీ ఆలయంలో, అంకాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

వల్లూరు : స్థానిక శ్రీవాసవీ ఆర్య వైశ్య కల్యాణ భవనంలో వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం బిందె సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అవివాహితులైన యువకులు కళశాన్ని తలపై వుంచుకుని గ్రామోత్సవం నిర్వహించారు.

ముద్దనూరు : స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆర్యవైశ్యులు బిందెసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కన్యక పూజ నిర్వహించారు. రాత్రి శ్రీసరస్వతి దేవి అమ్మవారిని పలువురు దర్శించి పూజల్లో పాల్గొన్నారు.

జమ్మలమడుగు : మండలంలోని కన్యతీర్థంలో వెలసిన బాలత్రిపుర సుందరిదేవి భక్తులకు సరస్వతీదేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీరాజరాజేశ్వరిదేవి ‘కన్యకాపరమేశ్వరిదేవి సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే కన్యకాపరమేశ్వరి బిందే సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

లింగాల : పార్నపల్లె కోనమల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి అమ్మవార్లను చదువుల తల్లి సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. వేదపండితులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే కోనమల్లేశ్వర స్వామి ఆలయంలో నేడు చండీ యాగం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



పులివెందుల : శ్రీసరస్వతీదేవి అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లెలో నల్లనమ్మ, తలపనూరు గంగమ్మ, సంగమేశ్వరాలయంలో పార్వతీదేవి, గడ్డంవారిపల్లెలో రాజరాజేశ్వరీదేవి, ఉరుటూరు చౌడమ్మ తల్లి శుక్రవారం సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎర్రగుంట్ల : పట్టణంలోని శ్రీమత్ కన్యకాపరమేశ్వరీదేవి, శ్రీ ఏరువాక గంగమ్మతల్లి ఆలయాలలో అమ్మవారు శ్రీ సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే బిందెసేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే శ్రీ చౌడేశ్వరీదేవి, శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో, చిలంకూరులోని శ్రీ వేంకటేశ్వరస్వా ఆలయంలో శుక్రవారం అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు.



కమలాపురంలో బిందెసేవలో పాల్గొన్న ఆర్యవైశ్యులు



వల్లూరులో..



వేంపల్లెలో ..

సంబటూరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, డిప్యూటీ సీఎం, ఆర్టీసీ చైర్మన్ తదితరులు

కమలాపురం : మండలంలో తాను దత్తత తీసుకున్న సంబటూరు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సంబటూరులో రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, విలేజ్ క్లినిక్, మినరల్ వాటర్ ప్లాంట్ విత్ కూలింగ్ మిషన్‌లను స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం అంజద్ బాషా, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఇండస్ట్రీస్, అగ్రికల్చర్, అడ్వైజర్లు రాజోలి వీరారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ గౌస్‌లాజంలతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్ని భవనాలకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఆయనకు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చుతూ స్వాగతం పలికి గజ మాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబటూరు గ్రామాన్ని నేను గతంలోనే దత్తత తీసుకున్నానని, ఈ గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. గ్రామం నడి బొడ్డులో రూ.1.20 కోట్లతో భవనాలు నిర్మించడంతో పాటు రూ.80 లక్షలతో రోడ్లు వేశామన్నారు. మరిన్ని రోడ్లు ఇంకా చేపడతామన్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన సేవలన్నీ కల్పిస్తామన్నారు. గతంలో ఏ పని కావాలన్నా గ్రామ ప్రజలు మండల కేంద్రానికి పరుగులు తీసేవారని, ఇప్పుడు ఆ సమస్య లేదన్నారు. ఈ సేవలు అందిస్తున్న సీఎం జగనన్నకు ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో తోడుగా ఉండి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామసుబ్బారెడ్డి, చెన్నకేశవరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, క్రిష్టారెడ్డి, ఇర్ఫాన్, గఫార్, ఇస్మాయిల్, మస్తానయ్య పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయాలతోని సాధ్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లెలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. దీని ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా గ్రామ వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఉప్పరపల్లిలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలకు తనతల్లి పేరుపైన స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామ ప్రజలకు అంకితం చేసిన గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డిని ఆయన అభినందించాడు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జి.ఎస్. భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, సీనియర్ నాయకులు ఎర్రసాని గోపాల్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ నిరంజన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సంపూర్ణం రెడ్డి, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, తుంగ చంద్రశేఖర్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

సింహాద్రిపురం : కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని లోమడ, కోవరంగుట్టపల్లె, బలపనూరు గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంటి పరసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రైల్వేఅండర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి



ఎంపీ అవినాష్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎర్రగుంట్ల : పట్టణంలోని పాత రైల్వేగేటు వద్ద ప్రజల సౌకర్యార్థం అండర్‌బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ ముందుగా వినతిపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం కమలాపురం మండలంలోని సంబటూరు గ్రామానికి వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలసి వినతిపత్రంను అందించినట్ల ఎర్రగుంట్ల వైఎస్సార్‌సీపీ నాయకులు కో-ఆప్షన్ సభ్యులు తెలిపారు. స్పందించిన ఎంపీ గుంతకల్లు డివిజన్ రైల్వే డీఆర్ఎం మనీష్ అగర్వాల్‌తో ఫోన్ లో మాట్లాడి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి, అలాగే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కెటాయించి పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారన్నారు. అలాగే మ్యాచింగ్ గ్రాంటు కింద ఎంపీ నిధులు కూడా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన శాఖ ప్రధాన సలహాదారుడు ప్రసాద్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్‌రఫీ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో మైనార్టీలకు గుర్తింపు లేదు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : తెలుగుదేశం పార్టీలో మైనార్టీలకు తగిన గుర్తింపు లేక ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరామని తెలుగుదేశం పార్టీ జిల్లా ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్‌రఫీ అన్నారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పొరెడ్డి మహేశ్వరరెడ్డి, 20వ వార్డ్ వైఎస్సార్‌సీపీ నాయకుడు బుజ్జి ఆధ్వర్యంలో షేక్ మహమ్మద్ రఫీ, నాగేంద్ర అనుచరులు దాదాపు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై అలాగే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ప్రజలకు ఇస్తున్న గౌరవం, అభివృద్ధి చూసి పార్టీలో చేరామన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మహమ్మద్ షామీర్, ముల్లా జానీ, గౌరీనాథ్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ శింగరయ్య, టూరిజం డైరెక్టర్ లోగిడి జయన్న, మైన్స్ డైరెక్టర్ మార్బుల్ శ్రీను, పాలూరు నరసింహులు, రామకృష్ణ, మిలటరి గుర్విరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర మోటార్స్ షోరూం ప్రారంభం



కొనుగోలుదారుడికి ట్రాక్టర్ తాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

కడప కల్చరల్: ప్రొద్దుటూరు ఆటోనగర్‌లో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర మోటార్స్ ఫర్గ్యుసన్ ట్రాక్టర్ షోరూంను మైదుకూరు, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టఫే కంపెనీ డీలర్, డెవలప్‌మెంట్ నేషనల్ హెడ్‌నయీం, కల్మేకర్, జోనల్ మేనేజర్ సౌమిత్రి, శ్రీవాత్సవ, ఆర్ఎం శ్రీకాంత్, సుమంత్‌ధర్మలు కంపెనీ ప్రతినిధులుగా హాజరయ్యారు. షోరూం ప్రతినిధులు బొర్రా సాంబశివారెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డిలు మాట్లాడారు. మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మూలే సుధాకర్‌రెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతులకు 33 ట్రాక్టర్లను అందజేశారు.

పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

పెండ్లిమర్రి : పేదప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గంగనపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వైద్య సేవల కోసం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ అందరికీ ఉచితంగా అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు ఏలా ఉన్నాయి. వైద్య పరీక్షలు సక్రమంగా చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఇసుకపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, తుమ్మలూరు గ్రామ సచివాలయం పరిధిలోని విలేజ్ క్లినిక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. రబీలో అవసరమైన ప్రతి రైతుకు సబ్సిడీ విత్తనాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రోకార్పోరేషన్ డైరెక్టర్ చావలి శివ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు నాగమల్లారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : నిరుపేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష అండగా నిలుస్తోందని మన్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వెంకటాపురం సచివాలయం పరిధి భాకరాపురం జయమ్మకాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించి వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కమిషనర్ నరసింహారెడ్డి, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరిలు హాజరై పర్యవేక్షించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ వార్డు కౌన్సిలర్ కోడిరమణ, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, కౌన్సిలర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



పెండ్లిమర్రి : వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని చిర్రాజుపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య భరోసా కలిప్పస్తుందన్నారు. అనంతరం ఆయన కొందరికి వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించారు. రోగులకు అన్ని సదుపాయాలతో కూడిన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ టీ బాలయ్య, గ్రామ సర్పంచ్ నాగసుబ్బమ్మ, మండల ప్రత్యేకాధికారి వీ బ్రహ్మయ్య, తాహసీల్దార్ ఎ.నాగేశ్వర రావు, ఎంపీడీఓ ఎస్.రంతుల్లయ్య, వైద్యులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక 6వ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏపీఐఐసీ డైరెక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు పరిశీలించి మాట్లాడారు. పేదల పక్షపాతిగా సీఎం జగన్ చరిత్ర సృష్టించారన్నారు. అనంతరం ప్రజలకు స్పెషలిస్టు వైద్యులచే వైద్య సేవలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, వైద్యులు నిజాముద్దిన్, లక్ష్మిప్రియ, మమతప్రియ, పూజిత, ఆనంద్, వార్డు సభ్యులు నరసింహగౌడ్, సునీల్, వైకాపా యువనేత కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, వీఆర్వో రామాంజనేయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మహిళాభివృద్ధికి వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఎంతో దోహదపడుతుందని వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారిణి సునీత తెలిపారు. శుక్రవారం 6వ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గర్భిణులకులామె శ్రీమంతం నిర్వహించి పౌష్టికాహార పదార్థాల ఫుడ్ స్టాల్ పరిశీలించి మాట్లాడారు.



ఎర్రగుంట్ల : చిర్రాజుపల్లెలో కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పేదప్రజలకు వైద్యం ఆర్థిక భారం కాకూడదనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని సర్పంచులు శ్యామల, రమాదేవి, మహేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం సుంకేసుల సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ వైద్యశిబిరంలో ప్రత్యేక వైద్యులతో పాటు బిదినంచెర్ల ఆరోగ్య కేంద్ర వైద్యులు దాదాపు 514 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 21 మందిని కంటి ఆపరేషన్‌కు రెఫర్ చేశారు. అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శివప్రతాప్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

లింగాల : కోమన్నూతల సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలకు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది హాజరుకావాలన్నారు.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల వితరణ



పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

లింగాల : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కుమారుడు వైఎస్ విక్రాంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, సిద్ధు, హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

పెండ్లిమర్రి : మండలంలోని తిప్పిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి భార్య లీలావతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. మృతదేహానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పూలమాలతో నివాళి అర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అభినందన



మంత్రి చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న ప్రిన్సిపాల్ రాజగోపాల్‌రెడ్డి

కమలాపురం : స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాజగోపాల్‌రెడ్డిని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ సత్కరించారు. స్థానిక డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడంతో మంగళవారం విజయవాడలో కళాశాల ప్రిన్సిపాల్‌ను అభినందించారు. బుధవారం ఆయన స్థానిక కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడానికి కృషి చేసిన అధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రేపు లింగాలలో ఉచిత గుండె వైద్య శిబిరం

లింగాల : మండల కేంద్రంలో శుక్రవారం అనంతపురంకు చెందిన కిమ్స్ సవేరా వైద్య సిబ్బందిచే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో జీఆర్‌బీఎస్, బీపీ, ఈసీజీ, 2డీఎకో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గుండె నొప్పి, ఛాతి నొప్పి, గుండెదడ, ఆయాసం, కళ్లుతిరగడం, గుండెల్లో మంట కలగడం, ఛాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి కూర్చోవడం, చెమటలు పట్టడం వంటి సమస్యలు ఉన్న వారు ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకుని తగిన వైద్య చికిత్సలు పొందాలని ఆయన తెలిపారు.

నివాళి



జాషువ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : మండలంలో సీనియర్ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న ఓబన్నపేట జాషువ పీటర్ గుండె పోటుతో బుధవారం మృతి చెందారు. బుధవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కార్యక్రమానికి హాజరవుతూ ఒక్క సారిగా స్పృహ తప్పి కుప్పకూలి పడిపోయాడు. కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య సునీత, ఇద్దరు అవివాహిత కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. జాషువ మరణ వార్త తెలియగానే ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని నివాళులర్పించి మృతుని కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. జాషువ మృతి పత్రికా రంగానికి తీరని లోటన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఊరట కలిగించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ బ్యాంకులతో సమానంగా కంప్యూటర్ ఇంక్రిమెంటును ఇవ్వాలని భారతీయ మజ్దూర్ సంఘ్ వైస్‌ప్రెసిడెంట్ వెంగల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని గ్రామీణ బ్యాంకు ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ బ్యాంకులతో సమానంగా ఇంక్రిమెంటు ఇచ్చేందుకు జీఓ అనుమతించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలకు రక్ష



కమలాపురంలో ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



వల్లూరు : తోల్లగంగనపల్లెలో వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయరామరాజు



ఎర్రగుంట్ల : కలమల్లలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

కమలాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష... ప్రజలకు రక్ష అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం 1వ వార్డు సచివాలయ పరిధిలోని జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. శిబిరంలో ఏర్పాటు చేసిన అన్ని కౌంటర్లు సందర్శించి వైద్య సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు. వైద్య పరీక్షలు పక్కాగా చేయాలని, అవసరమైతే ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు రెఫర్ చేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలించి అంగన్‌వాడీ వర్కర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అని భావించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించడం హర్షణీయం అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, సతీష్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, వైద్యాధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఎన్‌పల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని మొయిళ్లచెరువులో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పరిశీలించారు. 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు, సురక్ష కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి మహమ్మద్, సర్పంచు వెంకటరెడ్డి, వైద్యాధికారులు, ఎంపీడీఒ చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : తోల్లగంగనపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి సందర్శించి మాట్లాడారు. అనంతరం వైద్య సేవలందిస్తున్న వైద్య నిపుణులను గురించి ఆరా తీశారు. అనంతరం మందుల కిట్లతోపాటు ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. అవ్వాతాత కార్యక్రమం కింద మంజూరైన కంటి అద్దాలను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఈ శిబిరాన్ని పరిశీలించారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి జాబితా తయారు చేయాలని, వారికి తప్పనిసరిగా ఆపరేషన్లు చేయిద్దామన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నాగరాజు, సర్పంచ్ రాజన్న, నేతలు చంద్రారెడ్డి, అయవారురెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఓబుల్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రాజు కుళాయప్ప, వైద్య నిపుణులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల..

పులివెందుల రూరల్ : మండలంలోని ఎర్రిబల్లె గ్రామ సచివాలయం-2లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. 350 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు లిఖిత, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం..

సింహాద్రిపురం : మండలంలోని పైడిపాలెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్యులతో పాటు బిదినంచెర్ల ఆరోగ్య కేంద్ర వైద్యులు ఖాజామొహిద్దీన్, ఆశ, వైద్యసిబ్బంది 500 మందికి పైగా ఈసీజీ, వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 22 మందికి కంటి ఆపరేషన్ చేయడానికి రెఫర్ చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణపోషణ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు పోషణపై అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎంపీహెచ్ఓ సుకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివారెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సీహెచ్ఓలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని బక్కన్నగారిపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ మల్లయ్య పరిశీలించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు నిర్వహించారు. స్టాల్స్‌ను తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, స్వర్ణలత, ఎంపీటీసీ వరాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : గ్రామాల్లోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డిలు తెలిపారు. బుధవారం పెద్దజూటూరులో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసి మాట్లాడారు. అనంతరం వచ్చిన ప్రజలకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అలాగే వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గీతాంజలి, సర్పంచ్ రామలక్షుమ్మ, ఎంఎస్ఓ అర్జున్‌రావు, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, వైద్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని కామసముద్రం సచివాలయ పరిధి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ రమాదేవి పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. 603 మందికి వైద్య సేవలను అందించి మందులను పంపిణీ చేశామని లింగాల మెడికల్ ఆఫీసర్ సుహాసిణి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మినారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, రామాంజులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల్లో అపూర్వ స్పందన లభిస్తోంది. బుధవారం మండలంలోని గడ్డంవారిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆగ్రామ సర్పంచ్ శోభా సురేష్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడికి వచ్చిన రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బాలింత తల్లులు తమ బిడ్డలకు వైద్య సేవలు చేయించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజసింహ నరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి చక్రాయపేట, సురభి వైద్యులు వాణి, శివప్రసాద్, కడప జీజీహెచ్ వైద్యులు హేమంత్, బాలకొండ్రాయుడు, రెడ్డెన్న, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. ఒక్కపైసా ఖర్చు కాకుండా నిరుపేదలకు వైద్య పరీక్షలతో పాటు మందులు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి వైద్య పరీక్షలు అందుతున్నాయన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష లాంటి పథకం దేశంలోని ఏరాష్ట్ర ప్రభుత్వం కూడా చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు హృషికేశవరెడ్డి, గోపిరెడ్డి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలంలోని దొడియం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి పరిశీలించి మాట్లాడారు. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి వారికి ఉచితంగా మందులు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, వైద్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చక్రాయపేట : గడ్డంవారిపల్లెలో పురిటి బిడ్డలతో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చిన మహిళలు

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ మునిరాజారెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఆరోగ్య సురక్ష ద్వారా అన్ని వర్గాల వారికి ఉచిత వైద్య పరీక్షలు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరు గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొని పరిశీలించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించిందన్నారు. అనంతరం ఐసీడీఎస్ నిర్వహించిన పౌష్టికాహారం వస్తువులను ఆయన పర్యవేక్షించారు. డీఎంహెచ్ఓ నాగరాజు, ఆర్డీఓ శ్రీనివాసులు, ఉపమండలాధ్యక్షులు పొన్నాశ్రీను, సున్నపురాళ్లపల్లె సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్‌రంతుల్లయ్య, వైద్యులు పద్మావతి, సాయిచరితా, నాగర్జున, దీపక్, పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, నారపురెడ్డి, భాస్కర్ రెడ్డి, కేవీ కృష్ణారెడ్డి, ఆర్టీపీపీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు



జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : గడప గడపకు సంక్షేమ పథకాలు అందివ్వడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక నగరిగుట్ట సచివాలయ పరిధిలోని నగరిగుట్ట, మంగళకాలనీ, బీసీ హాస్టల్, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సుజాత ఆధ్వర్యంలో వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధన్‌మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులను సత్కరించి స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్తూ జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వైఎస్ మనోహర్‌రెడ్డి వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కౌన్సిలర్ కోడిరమణ, పార్నపల్లికిశోర్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లువపై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్

వల్లూరు : త్వరలో వల్లూరు మండలంలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా పాల సేకరణ ప్రారంభమవుతుందని, వైఎస్ఆర్ కేపీ అధికారులు, సిబ్బంది దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని డీఆర్‌డీఏ పీడీ ఆనంద్‌నాయక్ తెలిపారు. వల్లూరు మండల సమాఖ్య కార్యాలయంలో వైఎస్ఆర్ కేపీ సిబ్బందితో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్యకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించి వివరాలను ఆరా తీశారు. స్త్రీ నిధి లక్ష్యాలను పెంచాలన్నారు. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందింపజేయాలన్నారు. కార్యక్రమలో ఏపీఎం శైలజ, సీసీలు, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలికల విద్యను ప్రోత్సహించాలి

ముద్దనూరు : బాలికలలో విద్యను ప్రోత్సహించి వారు ఉన్నతస్థానానికి చేరేలా అందరూ భాగస్వాములు కావాలని ముద్దనూరు సీడీపీవో ముంతాజ్ బేగం తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, లింగ వివక్ష, చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ భవిష్యత్తుకు బాలికలే పునాది

వేంపల్లె : కుటుంబ భవిష్యత్తుకు బాలికలే పునాది వంటి వారని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బుధవారం ఆ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, మహిళాసాధిక సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత అధ్యక్షురాలు డాక్టర్ నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, వివక్ష వంటి విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మల్లేశ్వరమ్మ, కంప్యూటర్ విభాగాధిపతి కిరణ్‌మై, ఇంగ్లీషు అధ్యాపకురాలు రాధిక, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఓబుల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక వైకల్యాన్ని జయించాలి

పులివెందుల టౌన్ : మానసిక వైకల్యాన్ని జయించిన వారే నిజమైన విజేతలని జనవిజ్ఞానవేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురష్కరించుకుని బుధవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరల్డ్ మెంటల్ హెల్త్ డే వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మనుషులకు శారీరక, మానసిక రెండు రకాల ఆరోగ్యాలుంటాయని, వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. చిన్న సమస్యలను శాస్త్రీయంగా పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వైకల్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుదీర, పీఆర్వో బాలనారాయణ, జేవీవీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి అన్యాయం చేయడం తగదు

కడప ఎడ్యుకేషన్: రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీల వ్యక్తిగత స్వార్థం వల్లే రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. బుధవారం కడపలోని మైనార్టీ ఐటీఐలో నగర అధ్యక్షుడు హరి అధ్యక్షతన ఆర్ఎస్‌యూ జిల్లా 9వ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విభజన హామీల సాధనకు ఆర్ఎస్‌యూ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి



రాయితీ శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్న మండల ఇన్‌చార్జి, ఎంపీపీ, జడ్పీటీసీలు



లింగాల : రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రమాదేవి

వేముల : రైతు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న లక్ష్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి తెలిపారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో బుధవారం ప్రభుత్వం రాయితీతో మంజూరు చేసిన శనగ విత్తనాలను ఆయన రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. మండలానికి ప్రభుత్వం 3860 క్వింటాళ్ల శనగ విత్తనాలను రాయితీతో మంజూరు చేసిందన్నారు.

గతంలో ఎకరాకు 25 కేజీల ప్యాకెట్ చొప్పున గరిష్ఠంగా 125 కేజీలు ఇచ్చేవారని, అయితే ఈ ఏడాది రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 40శాతం సబ్సిడీతో ఎకరాకు 40 కేజీల చొప్పున గరిష్ఠంగా 200 కేజీల వరకు రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రాయితీ శనగ విత్తనాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రబీ సాగుకు విత్తన కొరతలేదని, అవసరమైన ప్రతి రైతుకు సబ్సిడీ విత్తనాలను అందించడం జరుగుతుందన్నారు. అంతేకాక రబీ సాగుకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచిందన్నారు. ఖరీఫ్‌లో వర్షాలు లేకపోవడంతో పంటల సాగుకాకపోవడంతో రబీలో అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు అవుతాయన్న ఉద్దేశంతో ఎరువులను ప్రభుత్వం సిద్ధంగా ఉంచిందన్నారు. అవసరమైన రైతులు ఎరువులను తీసుకోవచ్చన్నారు. సకాలంలో రబీ సాగుకు రాయితీ శనగ విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేయడంతో రైతులలో హర్షం వ్యక్తమౌతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా గంగాదేవి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఏఓ చెన్నారెడ్డి, వీహెచ్‌ఏ హారిక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగల పంపిణీ

లింగాల : ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తన బుడ్డశనగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రమాదేవి తెలిపారు. బుధవారం లింగాల రైతు భరోసా కేంద్రాల్లో ఏఓ రమేష్ ఆధ్వర్యంలో 40 శాతం సబ్సిడీతో రైతులకు శనగలను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. లింగాల మండలానికి 1810 క్వింటాళ్ల జేజీ-11 రకం శనగ విత్తనాలు మంజూరైనట్లు ఏఓ తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, ఫోన్‌నెంబర్‌తో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకుని శనగలు పొందవచ్చునని ఏఓ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, జూల్‌బాకర్, విజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు, డ్రైనేజీలను మంజూరు చేయాలని వినతి

వల్లూరు : మండలంలోని తోల్లగంగనపల్లెలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్‌కు సర్పంచ్ రాజన్న, వైఎస్ఆర్ సీపీ నేత చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు కడప-తాడిపత్రి ప్రధాన రహదారి నుంచి తమ గ్రామం వరకు సిమెంట్ రోడ్డును, అలాగే గ్రామంలో డ్రైనేజీ కాలువలను మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ డ్రైనేజీ కాలువలను మంజూరు చేస్తానన్నారు. ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా పరిశీలించిన అనంతర అవసరాన్ని బట్టి రోడ్డును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి

పులివెందుల రూరల్ : మండలంలోని అచ్చవెల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శనివారపు అమ్మణ్ణమ్మ బుధవారం మృతి చెందారు. తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు అచ్చవెల్లి గ్రామానికి వెళ్లి ఆమె నివాళులర్పించారు. అమ్మణ్ణమ్మ 2014లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు.

కానిస్టేబుళ్లకు అభినందన

కడప అర్బన్ : జిల్లాలోని జమ్మలమడుగు అర్బన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడాది కిందట జరిగిన హత్య కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్న జమ్మలమడుగు అర్బన్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కె.దేవదాస్, కానిస్టేబుల్ ఎం. సురేష్ బాబును ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఫాస్ట్‌ట్రాక్ కేసుగా పరిగణించిన ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ వుండి తప్పించుకుని తిరుగుతున్న నేపథ్యంలో జమ్మలమడుగు అర్బన్ సీఐ యు.సదాశివయ్య ఆధ్వర్యంలో వీరు ముమ్మరంగా గాలించడంతో ఎట్టకేలకు నిందితుడు పట్టుబడ్డాడు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



నక్కలపల్లె సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సీఈ హరినారాయణరెడ్డి

లింగాల : చిత్రావతి నుంచి ఎర్రబల్లె కొత్తపల్లె చెరువుకు ఏర్పాటు చేస్తున్న భారీ పైపులైను నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ సీఈ హరినారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన భారీ పైపులైను నిర్మాణ పనులను నక్కలపల్లె సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు వద్ద నిర్వహిస్తున్న డ్రైనేజీ ఏర్పాటు పనులను పరిశీలించారు. నక్కలపల్లె సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లీకేజీ వల్ల చుట్టుప్రక్కల పొలాల్లోకి నీరు లీకేజీ కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ మల్లికార్జునరెడ్డి, ఏఈలు వాసుదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉత్పత్తి సంఘం ఏర్పాటు



సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల లీడర్లు

సింహాద్రిపురం : రైతులు పండించే పంటలపై అవగాహన కల్పించటంతో పాటు, పంటలలో మెలకువలను, ప్రభుత్వ పథకాలు అందించడానికి ఈ రైతు ఉత్పత్తి సంఘం ఎంతగానో ఉపయోగపడుతుందని ఏపీఎం మంజునాథ తెలిపారు. బుధవారం మహిళా సమైఖ్య భవనంలో మండలంలోని చిన్న సన్నకారు రైతులు దాదాపు 13 గ్రామాల్లో 30 సంఘాలను ఏర్పాటు చేశారు. 30 సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి బోర్డుఆఫ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో 15 మందిని ఎంపిక చేశారు. వీరిలో అధ్యక్షురాలుగా శోభారాణి, కార్యదర్శిగా మహేశ్వరి, కోశాధికారిగా వరలక్ష్మిలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో 30 రైతు సంఘాల లీడర్లు, సీసీలు, వీఓలు పాల్గొన్నారు.